# మాఘ మాస విశిష్టతను వివరించిన గొడవర్తి రంగనాథాచార్యులు



**మన మహతి న్యూస్ ప్రతినిధి** (బి.వి.ఎస్.ఎన్.మూర్తి) పాల్వంచ:మాఘ మాసం హిందూ క్యాలెండర్?లో అత్యంత పవిత్రమైన నెలలలో ఒకటి అని ఇది సాధారణంగా జనవరి చివరి నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో వస్తుంది ఈ మాసంలో పాపాలు తొలగించి,పుణ్యం పొందడానికి నదీస్నానాలు, వ్రతాలు,దానధర్మాలు చేయడం మంచిదని, మాఘమాసం జనవరి 19 నుంచి ఫిబ్రవరి 17 వరకు ఉంటుందని ఈ కాలంలో గంగ,గోదావరి వంటి పుణ్యనదుల్లో మాఘస్నానం చేస్తే అపార పుణ్యఫలం లభిస్తుందని మాఘపురాణం చెబుతుంది అని తెలిపారు.ఈ మాఘ మాసంలో ప్రతి ఆదివారం సూర్యార్చన చేయాలని మఘం అంటే యజ్ఞం,పాపనాశకమైన నెల కావున ఉదయం స్నానం,తిలదానం, విష్ణు సహస్రనామ పారాయణం చేయాలి.మాఘస్నానం వల్ల మోక్షం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి అని తెలిపారు.మాఘమాసంలో ఆదివారాలు కానీ మాఘ మాసంలో పౌర్ణమి గాని గురువారం కానీ ఇది చక్కగా సూర్యుడికి ఇష్టమైనటువంటి ఈ నెలలో వచ్చేటటువంటి ఐదు ఆదివారాలు పొద్దున్నే అవకాశం ఉంటే విష్ణుమూర్తి యొక్క క్షేత్రాన్ని కానీ రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర స్వామి దేవాలయాల్ని దర్శించాలని అలాగే ఇంట్లో ఆదివారం నాడు మహిళలు చక్కగా కుంపట్లో పాలు పొంగించి వాటిలో సూర్యుడికి పరవాన్నం చేసి పెట్టినట్టయితే శరీరంలో ఉన్నటువంటి రోగాలు అన్నీ కూడా నయమవుతాయనేటటువంటి శాస్త్రం చెప్తుంది ఒకవేళ ఇవి కుదరదు అనుకున్నప్పుడు రథ సప్తమి రోజు మాత్రము చక్కగా తలస్నానం చేసి ఆవుపాలు ఆవు నెయ్యితో ప్రసాదాన్ని తయారు చేసినట్లయితే స్వర్ణ ఆకారంలో ప్రసాదం రావడం జరుగుతుంది అనగా సూర్యుడు ఏ విధంగా కాంతిలో ఉంటాడో ఆ విధంగా మనకి క్షీరా అన్నం తయారవుతుంది.ఆ ఒక్కరోజు మాత్రమే అమృతం వచ్చినట్టుగా వస్తుంది ప్రసాదం.మానవుడికి కావాల్సింది ఆరోగ్యమేగా ఆ ఆరోగ్యమే శ్రీరామరక్ష.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి: ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్

- ఐటిడిఎ ఉద్యోగ ఉపాధ్యాయులకు
కిన్నెరసానిలో క్రీడా పోటీలు





**మన మహతి న్యూస్ పాల్వంచ**

గిరిజన విద్యాభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గణనీయమని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఐఎఎస్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం డిప్యూట్ డైరెక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ఇది నిర్వహణలో మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకుమానసిక ఉల్లాసం కొరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో రెండు రోజుల ఆటలు పోటీలను శుక్రవారం ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు తమ యొక్క విధి నిర్వహణలో సతమతమవుతూ నిత్యం గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ.... మానసిక శారీరక శారీరక ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు ముఖ్యమని గమనించి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు దోహద పడతాయని అన్నారు. ఐటిడిఎ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం.. ఉద్యోగులను ఉత్సాపరచడం లక్ష్యంగా ఈ క్రీడలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మి, భద్రాద్రి మరియు ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.రమేష్, ఇల్లందు వైరా ఖమ్మం ఏటిడిఓలు, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, మరియు సహచర ఏ ఎస్ ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, బి రాంబాబు, స్థానిక పాఠశాల హెచ?ం యన్ చంద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు,ఎల్ రవి, విజయ లక్ష్మీ,బి నామ, నాగమణి, శారద మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీనగేష్,ఎం వెంకటేశ్వర్లు, సున్నం రామారావు, బి మోతిలాల్, పద్దం రాంబాబు, బి .హరికృష్ణ,కల్తి వెంకటేశ్వర్లు,శిరోమణి, నాగమణిలు హెచ్ డబ్ల్యూ ఓ కబీర్, రాంబాబు, నాగరాజు, కృష్ణవేణి తార ల పాల్గొన్నారు

# శ్రీ చైతన్య స్కూల్ ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు ఘనంగా జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమం

**మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్. మూర్తి)పాల్వంచ:**



పాల్వంచ పట్టణం ఒడ్డుగుడెం లోని శ్రీచైతన్య పాఠశాలలో వసంతపంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో తల్లిదండ్రులు వారి పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించి పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు రాణి మిర్యాల మాట్లాడుతూ ఈ రోజునే చదువుల తల్లి సరస్వతిదేవి జన్మించారు.వసంత పంచమి హిందూ సంప్రదాయాల్లో ఎంతో ముఖ్యమైన పండుగ. విద్య, జ్ఞానం,కళలకు అధిపతిగా సరస్వతి దేవిని పూజిస్తారు. ముఖ్యంగా విద్యార్థులు, కళాకారులు ఈ రోజును ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పసుపు రంగు ఈ పండుగకు ప్రత్యేకతను అందిస్తుంది.మన తెలుగు రాష్ట్రాలలో సరస్వతీ పూజకు అధిక ప్రాధాన్యత ఇస్తారు.ఈ సందర్భంగా ఏ.జి.యం. జయప్రకాష్ మాట్లాడుతూ వసంత ఋతువు ప్రారంభమయ్యే శుభదినం ఇదే. ఈ రోజున సరస్వతి దేవిని పూజించి విద్య,బుద్ధి,కళలకు ఆశీర్వాదాలు కరుకుంటారు.ఈ రోజు పసుపు రంగు ఆనందం,జ్ఞానం,శక్తి, శుభాన్ని సూచిస్తుంది. పంటపొ లాల్లో పసుపు పువ్వులు వికసించినట్లే, మన జీవితాల్లో జ్ఞానం వికసించాలని,కొత్త విద్య,కొత్త ఆరంభాలకు వసంత పంచమి ఎంతో శుభ్రం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రైమరీ ఇన్చార్జ్ షామ్స్ ఇరామ్ పి.పి.టి ఇన్చార్జ్ బండారు శిరిషా మరియు అధ్యాపక బృంధం కార్యక్రమాలలో పాల్గోన్నారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ** మండలం జగన్నాధపురం గ్రామంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు అన్యాయం చేయాలనే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కొత్త విధానాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల జీవనాధారమైన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గ్రామ పంచాయితీ తీర్మానం మేరకు, ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే అవసరమైతే పార్లమెంట్?ను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కావున కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని, ప్రజావ్యతిరేక నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రజినీ, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శులు సరిత, దివ్య, చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షులు నాగమణి, కమలాబాయి, లక్ష్మి, పద్మశ్రీ, మండల అధ్యక్షులు జయసుధ, స్వరూప, ప్రియాంక, కృష్ణవేణి, రమణారెడ్డి, భవాని, హైమావతి తదితర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తపస్ ఆధ్వర్యంలో కర్తవ్య బోద్ దివాస్ మహనీయుల జీవితమే ఆదర్శంగా ఎదగాలి.




**మన మహతి. ప్రతినిధి నారాయణపేట జిల్లా. జనవరి 23.** మక్తల్ పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో వివేక్ నేతాజీ జయంతోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో కర్తవ్య భోద్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరి నాగార్జునమాట్లాడుతూ.. విద్యార్థులు వివేకానంద, నేతాజీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతోఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడంలో గొప్ప వారి జీవితం ఆదర్శంగా ముందుకు సాగాలని తెలిపారు. దేశం కోసం సాహసంతో జీవించిన మహనీయుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.తపస్ మండల అధ్యక్షుడు నరసింహ, ఉపాధ్యాయులు రాజ్ గోపాల్,అంజనేయులు, శంకరయ్య, ప్రహ్లాదు, వెంకటయ్య గోపాల్ లక్ష్మణ్, శ్రీనివాసులు నరసింహులు కృష్ణవేణి, వీణ, రత్నలక్ష్మి స్వప్న, కల్పన తదితరఉపాధ్యాయ బృందం.పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శానిటైజర్ పంపిణీ



**మన మహతి న్యూస్ పాల్వంచ** భారత జాతీయ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అలకలంబ ఆదేశాల మేరకు,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు సూచనలతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన శుక్రవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో మహిళా కాంగ్రెస్ (నారి న్యాయం) కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆడపిల్లలకు శానిటైజర్ పాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రజినీ, ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శులు సరిత, దివ్య, చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షురాలు నాగమణి, కమలాభాయి, లక్ష్మి, పద్మశ్రీ, మండల అధ్యక్షురాలు జయసుధ, స్వరూప, ప్రియాంక, కృష్ణవేణి, రమణారెడ్డి, జయమ్మ, భవాని, హైమావతితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ టి ఎస్ నూతన డైరీని ఆవిష్కరించిన ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్



**మన మహతి న్యూస్ భద్రాచలం** పీఆర్?టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర డైరీని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఎఎస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఆర్?టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి.నరసయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సి హెచ్ ప్రభాకర్?రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. దశమ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు, మంగయ్య, టి.వి. సురేష్?బాబు, సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బి. భాస్కర్, మోహన్, డి. శ్రీనివాసరావు, టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

